
# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
గురువారం 14 ఆగస్టు 2025






# తిరుపతిలో ప్రైవేట్ హాస్పిటల్స్ దందా..

- అందినకాడికి దండుకోవటమే..
- ఒక్క రోగానికే అనేక రకరకాల మందులు...
- సేఫ్టీ పాటించని హాస్పటల్ యాజమాన్యం...
- పిండుకోవటం, దండుకోవటం అలవాటు ...
- స్కానింగ్‌లు, పరీక్షలు పేరుతో దగా మోసం...
- సూచికల పట్టికలో రేట్లు తెలపని పరీక్ష కేంద్రాలు..

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలో రోజు రోజుకీ ప్రైవేట్ హాస్పిటల్స్ దందా పెట్రేగిపోతుంది. చిన్నపాటి జ్వరం, ఇతర రోగాలను డాక్టర్లు పెద్దగా చూపిస్తూ రోగిని భయపెడుతూ... వేల రూపాయల నుంచి లక్షల్లో ఖర్చు చేయించే కార్పొరేట్ హాస్పటల్స్ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిఘా లేకపోవటంతో దోచుకోవటమే హాస్పిటల్స్ ప్రథమ లక్ష్యంగా అవి పని చేస్తున్నాయి.

మిగతా 5లో..

## యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

● రాష్ట్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం ● చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ 2లో




## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

వందలాది ట్రాక్టర్లతో రైతులు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

4లో





## కలెక్టర్ కార్యాలయానికి త్రివర్ణ శోభ

ఆగస్టు 15 సందర్భంగా విద్యుత్ కాంతులలో
◄ తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 ANNIVESARY

వార్షికోత్సవ శుభాకాంక్షలు..

యావత్ పత్రికా ప్రపంచంలో తమకంటూ
ఓ ప్రత్యేక స్థానాన్ని కైవసం
చేసుకుని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి
తీసుకెళ్లి ప్రభుత్వ చేపట్టే పరిష్కారాన్ని
ప్రజలకు వివరిస్తూ రాజకీయంగా,
సామాజిక వార్తలు నిరంతరం ప్రచురిస్తూ
నేడు 19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
నేటి దినపత్రిక సూర్య తెలుగు దినపత్రిక యాజమాన్యానికి
ఆ సంస్థలో పనిచేస్తున్న పాత్రికేయులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు...

ఇట్లు..

కాణిపాక ప్రాంత ప్రైవేట్ లాడ్జుల
యాజమాన్య అసోసియేషన్

# యువత మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని గాంధీ విగ్రహం కూడలి నుండి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ గాంధీ కూడలి నుండి ఎం ఎస్ ఆర్ సర్కిల్ మీదుగా నాగయ్య కళాక్షేత్రం చేరుకుని తిరిగి గాంధీ విగ్రహం కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన మేరకు ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో, రాష్ట్ర స్థాయిలో మరియు దేశ స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రెండు వారాల పాటు నిర్వహించుకోవా లని తెలిపియున్నారన్నారు. ఈ వేడుకల్లో జెండా పట్టుకుని తిరగడమే కాకుండా దేశభక్తిని చాటాలని, మన పరిసరాలను, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఈరోజు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం లో భాగంగా సుమారు 2 వేలకు పైగా విద్యార్థుల తో మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చే పతాకావిష్కరణ మహోత్సవం జరుగుతుందని, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్ ను అరికట్టాలని నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సమాజంలో డ్రగ్స్ వాడకం పెరిగిందని, సమాజానికి ప్రమాదకరంగా మారిందన్నారు. యువత మేలుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పైనిఘా ఉంచాలన్నారు. సమాజాన్నిఅభివృద్ధిచేయడానికి ప్రభుత్వ భాగస్వామ్యం తో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండడం తమ ప్రాథమిక విధిగా భావించి మత్తు పదార్థాల రవాణా, అమ్మకం, వాడకం,తదితరులకు సంబంధించి సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకునిరావాలని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపడు తుందన్నారు. చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరేలా ప్రజలు బాధ్యతగానడుచుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదన్నారు. చిత్తూరు నియోజక వర్గాన్ని డ్రగ్ ఫ్రీ చిత్తూరుగా మార్చడానికి ప్రభుత్వం తో పాటు ప్రజలు సహకరించాల న్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను అరికట్టడానికి జిల్లా కలెక్టర్, ఎస్ పి లతో పాటు తాను కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని, మహిళామ ణులు ఈ పథకాన్ని వినియోగించు కోవాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, వీటిని సద్వినియోగం చేసుకుని యువత అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, అడిషనల్ ఎస్ పి రాజశేఖర్, డి ఈ ఓ వరలక్ష్మి, , తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి అంతిమయాత్రలో వైసిపి నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి అంతిమ యాత్ర శ్రీకాళహస్తి పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు వురు రాజకీయ పార్టీ నాయకులు పార్టీలకతీతంగా హాజరయ్యారు. చెంచు రెడ్డి పార్థివ దేహాన్ని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాడే మోశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, పగడాల రాజు,,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తరాజీ శరవణ కుమార్, శ్రీవారి సురేష్, మున్నా రాయల్, జై శ్యామ్ రాయల్, పులి రామచంద్ర, కంఠ ఉదయ్ కుమార్,యుగంధర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, చెంచయ్యనాయుడు, చిందేపల్లి మధుసూదన్ రెడ్డి,మధు రెడ్డి, దిలీప్, రంగయ్య, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, అట్ల రమేష్,యాకూబ్,సురేష్, దినేష్ పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జవహర్ నవోదయ విద్యాలయాలల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 27వరకు ప్రభుత్వం గడువు పొడిగించింది. ప్రవేశ పరీక్ష, దరఖాస్తుల సమాచారం కొరకు స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో పొందవచ్చని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు. మరిన్ని వివరాలకు 8688888802, 9399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## కుంభాబిషేక వేడుకల్లో పాల్గొన్న ట్రస్ట్ అధినేత



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పెళ్లకూరు నందు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం నందు స్థానికులు హృషి కేశవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా కుంభాభిషేక వేడుకల్లో చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ అధినేత చాగణం గౌరి శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వారి సతీమణి చాగణం వరలక్ష్మి తో కలిసి చెన్నకేశవుల స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పలు కార్యక్మల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలకు పూర్వ విద్యార్థి విరాళం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 1984-87 బ్యాచ్ కు చెందిన సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమో పూర్వ విద్యార్థి సురేష్ బాబు కళాశాలకు రూ. 1,71,690లు విరాళంగా ఇచ్చారు. వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడ్డ ఆయన బుధవారం తన మాతృమూర్తి గోవిందమ్మ చేతుల మీదుగా చెక్కును ప్రిన్సిపల్ డాక్టర్ వై ద్వారకనాథరెడ్డికి అందజేశారు. కళాశాలలో హైడ్రాలిక్స్ ల్యాబ్ కోసం నిధులను వినియోగించాలని సూచించారు. సురేష్ బాబు గతంలో కళాశాల అభివృద్ధికి రూ. 2,31, 000లు ఇచ్చారని ప్రిన్సిపల్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పూర్వ విద్యార్థి తల్లిని అభినందించి దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## స్నేహితులకు ఘనంగా సన్మానం



**పలమనేరు మేజర్ న్యూస్** స్నేహితులైన కే బి కుమార్ కరెంట్ డిపార్ట్మెంట్ లో ప్రమోషన్ పై జె ఏ ఓ గా రావడం జరిగింది. అదేవిధంగా ఖాదర్ బాషా యూఏఈ నుండి స్వదేశానికి రావడం వలన 1988 -1989 బ్యాచ్ కు చెందిన స్నేహితులు మిత్రులు వారిద్దరికీ పూలమాలవేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులైన గోవిందస్వామి, ధన శేఖర్, ఇక్బాల్, హైదర్, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పాన్ని వరించిన పదవులు

**యువకులు, మహిళలకు పెద్ద పీట**

**పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా డాక్టర్ సురేష్ బాబు రెస్కో చైర్మన్ గా ప్రతాప్, మార్కెట్ కమిటీ చైర్మన్ గా జి.యం.రాజు**




**కుప్పం,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులతో కుప్పం నాయకులలో ఉత్సాహం నింపింది. కుప్పం నియోజకవర్గ పరిధిలోని తెలుగు తమ్ముళ్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులు ఎట్టకేలకు వారిని వరించింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో ప్రధానంగా చెప్పుకునే రెస్కో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన కమిటీ అధ్యక్ష పదవుల కోసం తెలుగు తమ్ముళ్లు ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా రెస్కో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పదవులకు పెద్ద ఎత్తున స్థానిక నాయకులు పోటీ పడడం జరిగింది. ఎవరు ఎన్ని ఆశలు పెట్టుకున్నా అధినేత ఆశీర్వాదం పొందిన వారికే అధ్యక్ష పదవులు దక్కుతుందన్న విషయం విధితమే. స్థానికంగా ఉన్న ముఖ్య పదవులు ఎవరిని వివరిస్తుందా అని తెలుగు తమ్ముళ్ల తో పాటు ప్రజలు సైతం సంవత్సర కాలం పైగా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.వారి ఉత్కంఠకు తెరదీస్తూ నామినేటెడ్ పదవుల జాబితాను ప్రభుత్వం విడుదల చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా డాక్టర్ సురేష్ బాబు ను, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులుగా జి.ఎం రాజును,వైస్ చైర్మన్ గా ఎస్. ప్రియా శరవణ, డైరెక్టర్లుగా మునేంద్ర నాయక్, గోపి, ఎస్. వల్లియప్ప, జి.తులసి బాబు, కళావతి ఉదయ్ కుమార్, చంద్రకళ, సుకన్య, ఇర్ఫాన్ భార్య ఐ ఇస్మా , హరినాథ్ రెడ్డి భార్య అనిత, శ్యామలమణి, భానుమూర్తి, పవన్ కుమార్, వడివేలులు నియమితులయ్యారు.ఏరియా ఆసుపత్రి ఉపాధ్యక్షులుగా భాగ్యలక్ష్మి త్రిలోక్, సంబర్స్ గా ఎం.రేఖ, విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, యూ.జీ కాశీనాథ్, మంజునాథ్ గౌడు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెస్కో చైర్మన్ కమతమూరు ప్రతాప్, వైస్ చైర్మన్ గా జి. విశ్వనాథ్, మెంబర్స్ గా ఆర్ముగం, పి.శివ, ఎన్.ఎస్, తులసి నథ్, సి. మురళి, హారో హరన్, జి.ఎస్ అనసూయమ్మ, బసవరాజు, ఆర్ శరన్ కుమార్ (చలపతి), ముని వెంకటప్ప, ఎం.బాలగంగాధర్, అమీర్ భాష, ఎన్ .విజయ్ కుమార్, పి సతీష్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా నియమితులైన అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, పాలకవర్గ సభ్యులను స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.

## తిరుపతి డివైఈవోగా జి.ఇందిరాదేవి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జిల్లా ఉపవిద్యా శాఖ అధికారిగా జి.ఇందిరాదేవి బుధవారం విద్యాశాఖ కార్యాలయంలోని తన చాంబర్లో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న బాలాజీ బదిలీ కావడంతో రేణిగుంట మండల విద్యాశాఖ అధికారిగా ఉన్న జి.ఇందిరాదేవిని తిరుపతి ఉప విద్యాశాఖ అధికారిగా నియమించారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించి జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ను ఆయన ఛాంబర్ లో పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు..





## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షుడుజగదీష్ రాజు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ ఎన్ఎస్ పేట బసవ రాజ జూనియర్ కళాశాల నుండి నగిరివీధి ,కుమ్మర వీధి, తూర్పు మొగసాలు, ఎంబిటి రోడ్, ముడెప్ప సర్కిల్ మీదుగా గోకుల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, సిఐ సుబ్బారాయుడు, ఎస్ఐ హరి ప్రసాద్ ఎంఈఓ నటరాజ, రెడ్డన్న శెట్టి, బీజేపీ సీనియర్ నాయకులు మల్లికా రాణి, అరవ పల్లి వెంకటరెడ్డి, పెద్దమఠం బాబు, టీవీఎస్ ప్రసాద్, మణి మొదలియార్, విజయ్ శంకర్, చంద్ర శేఖర్ రాజు పాల్గొన్నారు.

## జనసేన జెండా స్థూపాల ఆవిష్కరణ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన నాయకులు జెండా స్థూపాల ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు. జనసేన నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శిచిన్న రాయల్, జిల్లా కార్యదర్శి, పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ, సోమశేఖర్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల రాష్ట్ర హస్తకళ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని సోమల, చౌడేపల్లి ,పుంగనూరు మండలాలలో స్థూపాలను ఆవిష్కరిస్తారని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ అవార్డు పొందిన డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు, మేజర్‌న్యూస్:** నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ(ఎన్‌డిసిఏ) గూడూరుకు చెందిన సామాజిక వేత్త శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్)కు జాతీయ అవార్డు-2025 ఇవ్వడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ చేస్తున్న అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం గుర్తించిన ఎన్.డి.సి.ఏ ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ జాతీయ స్థాయిలో అవార్డు దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఇచ్చిన ఎన్. డి.సి.ఏ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బింగి నరేంద్ర గౌడ్ మయూరి శ్యామ్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మయూరి శ్యామ్ యాదవ్‌కి జాతీయ అవార్డ్ రావడంపై స్టణంలోని పలువురు మిత్రులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## అధ్యాపకుల సమస్యల పరిష్కారానికై వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలలో పనివేస్తున్న డిగ్రీ, జూనియర్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి విన్నవించారు. ఈ మేరకు ఓ ప్రైవేటు హోటల్లో బుధవారం నిర్వహించిన మేధా వుల సదస్సుకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న డిగ్రీ, పీజీ ప్రవేశాలు జరగలేదని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థులు పరిస్థితి అయోమయంగా ఉందని, వెంటనే ప్రవేశాలు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ, తిరుపతి జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ రాజశేఖర్, ప్రతినిధులు డాక్టర్ రవి శంకర్, డాక్టర్ పద్మావతమ్మ, ప్రియ వర్ధన బాబు, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ సంధ్య, డా.వివేక్, డా.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## మత్స్యకార మహిళలకు సముద్రపు నాచు మొక్కల పెంపకంపై శిక్షణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండూరు పాలెం గ్రామంలో బుధవారం మత్స్యకార మహిళలకు సముద్రపు నాచు మొక్కలు పెంపకంపై ఆచరణాత్మక శిక్షణ తరగతులు ఎఫ్‌డిఓ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎఫ్ఓ రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు జీవనోపాధి పెంపొందించుటకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సముద్రంలో నాచు మొక్కల పెంపకంపై పలు సూచనలు సలహాలు అందజేశారు, మత్స్యకారు కుటుంబాలు జూనోపాధి మెరుగుపరుచుకొన్ని అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, మత్స్యకార కుటుంబాలు, మహిళలు



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎఫ్‌డిఓ మాట్లాడుతూ మండలంలోని కొండూరు పాలెం, అంజలాపురం గ్రామంలోని సముద్రతీర ప్రాంత మైన పులికాట్ లేక్, నేలపట్టు, వన్యప్రాణి విభాగం చుట్టుప్రక్కల తీర ప్రాంత భూభాగంలో పైలెట్ ప్రాజెక్టు కింద సి ఎస్ ఎఫ్ఓఆర్ఐ, సీఎం ఎఫ్ఆర్ఐ కేంద్ర సంస్థల ద్వారా గుర్తించడం జరిగిందని, సముద్రం నాచు పెంపకం కింద 50 యూనిట్లు మంజూరు అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్టు శాంక్షన్లో భాగం గా ఎస్ హెచ్ జి మహిళా లబ్ధిదారులను డిఆర్డిఏ సకారంతో లబ్ధిదా రులకు జిల్లా ఉన్నత అధికారులు సలహాలు, సూచనలు తీసుకుని సముద్రపు నాచు పెంపకంపై అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు హరీష్ నాయుడు, మహేంద్ర, దయాకర్ డిస్టిక్ కో ఆర్డినేటర్ అసోసియేషన్ డాక్టర్ ఎన్ జస్వంత్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రసన్న, సొసైటీ ప్రెసిడెంట్ అంకయ్య, కాపు రామయ్య, డిఆర్‌డిఎ డిపిఎం వెంకటేశ్వర్లు, స్కంద మెరైన్ రవి, వెలుగు ఏపీఎం పోలమ్మ, సిసి సరోజనమ్మ ,విలేజ్ ఫిషరీస్ సిబ్బంది, సంఘ మిత్రాలు తదితరులు ఉన్నారు.

## రైట్... రైట్.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

- **సూపర్ సిక్స్‌లో సిక్స్**
- **స్త్రీ శక్తిగా నామకరణ**
- **ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చిన సీఎం**




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని వాగ్దానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 న ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించనున్నారు. ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని స్త్రీ శక్తి గా నామకరణం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం లక్షలాది మంది మహిళల జీవితాల్లో పెను మార్పు తీసుకురానున్నది. రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఆధార్ కార్డు వంటి గుర్తింపు కార్డులను చూపించాలన్న విధివిధానాలను రూపొందించారు. ఇప్పటికే విధివిధానాలు పూర్తిచేసి ఆగస్టు 15 కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పేరిట ఉచిత బస్సు సౌకర్యాన్ని అట్టహాసంగా ప్రారంభం చేయనున్నారు. దీనికోసం 1050 కొత్త బస్సులు ఆర్టీసీకి రానున్నాయి. పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యాన్ని కల్పించడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. ఈ పథకం రాష్ట్రం మహిళలకు అందుబాటులో ఉండనుంది. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా వారి ప్రయాణ స్వేచ్ఛను మరింత పెంచనున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోఉండడంతో మహిళల్లో ఉత్సాహాన్ని నింపనున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉండడంతో మహిళల్లో ఉత్సాహాన్ని నింపింది. ఇక పథకం ప్రారంభోత్సవం ఆగస్టు 15న జరగనున్నడంతో రాష్ట్ర మహిళా లోకం ఎంతో ఉత్సాహాన్ని కనబరుస్తుందటంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానాన్ని ఆచరణలో పెట్టడంతో మహిళలు ముఖ్యమంత్రికి నీరాజనాలు పట్టే సమయం ఆసన్నమైనది.

## డ్రోన్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి కృషి : విసి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో డ్రోన్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని వీసీ సీహెచ్ అప్పారావు తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీలో రిమోట్ పైలెట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ మంజూరుకు పలు సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు స్పేస్ టెక్నాలజీ, డ్రోన్స్ - స్పేస్ టెక్, క్వాంటం కంప్యూటింగ్, వర్చువల్ ప్రొడక్షన్, సెమీ కండక్టర్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు టెక్నాలజీ లెర్నింగ్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ శిక్షణా సౌకర్యాలను వర్సిటీలో ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఇందుకోసం డ్రోన్ సిమ్యులేటర్ సాఫ్ట్వేర్తో ప్రాక్టీస్, క్లాస్ రూమ్ సౌకర్యాల కోసం గ్రౌండ్ ను పలు సంస్థల ప్రతినిధులతో కలసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు, డ్రోన్ డైరెక్టరేట్ ప్రణవ్, ఏరోస్పేస్ లిమిటెడ్ డైరెక్టర్ అంజలి, డిప్యూటీ డైరెక్టర్ ఆపరేషన్స్ కుంజలత, చేతల్ సింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ నుండి కోఆర్డినేటర్ ఆచార్య ధర్మారెడ్డి, రుసా సీఈఓ వంశీకృష్ణ పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీపై రాహుల్ గాంధీ అసత్య ఆరోపణలు సరికావు



**గూడూరు, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారత ఎన్నికల కమిషన్‌పై అసత్య ఆరోపణలు చేయడం సరి కావని గౌడ్ సంఘం జాతీయ అధ్యక్షులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ సెక్రెటరీ శివ నాగేశ్వరరావు గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నిస్వార్థంగా ప్రభుత్వ పాలన చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీపై, నిష్పక్షపాతంగా రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించిన రాజ్యాంగ సంస్థ అయిన భారత ఎన్నికల కమిషన్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ అసత్య ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని వెల్లడించారు. ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి , ప్రత్యేక ప్రాజెక్టులు రైల్వే బోర్డులు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ సమావేశంలో మిరియాల వెంకటరామయ్య చిట్టెం ,శ్రీనివాసులు గౌడ్ , ఉదయగిరి మోహన్ గౌడ్, శ్రీరామ్ ,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పెళ్లకూరుకి చెందిన టీడీపీ సీనియర్ నా యకులు పేరం మధు నాయుడు కుమా రుడు పేరం టీడీపీ ఎన్ఆర్ఐ సభ్యులు పేరం వెంకట్ తేజ జన్మదిన దినం సంద ర్భంగా పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠ శాల నందు విద్యార్థులుకు చిన్నప్పటి నుండే సాంకేతిక విద్యను నేర్చుకోవాలని రానున్న రోజుల్లో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం మెండుగా పొందాలని ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ (ఏ. ఐ) ల్యాబ్ ను ఏర్పాటు చేశారు.దీంతో విద్యార్థులకు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, నాయకులు దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**WALK-IN INTERVIEW FOR RECRUITMENT OF GUEST FACULTY**

Applications are invited from eligible and qualified candidates to appear in walk in interview for recruitment into various posts of guest faculties in EMRS B.N. Kandriga and EMRS Ozili, Tirupati for the academic session 2025-2026. The recruitments are based on full time up to 31st March, 2026 or till the recruitment of regular staff by NESTS, New Delhi, whichever is earlier.

**Details of interview:**

| S.No | SCHOOL | POST | DATE OF INTERVIEW | VENUE OF INTERVIEW | TENTATIVE VACANCY POSITION |
|---|---|---|---|---|---|
| 1. | EMRS B N Kandriga, Tirupati | PET (Male), Music Teacher, Hostel Warden (Female) | **20.08.2025** **TIME: Registration:** 08:00 AM onwards **Interview:** 09: 00 AM onwards | EMRS B N Kandriga, Tirupati | PET (Male)-**01** Music Teacher-**01**, Hostel Warden (Female)-**01** |
| 2. | EMRS Ozili, Tirupati | PET (Male), Music Teacher | **19.08.2025** **TIME: Registration:** 08:00 AM onwards **Interview:** 09: 00 AM onwards | EMRS Ozili, Tirupati | PET (Male)- **01** Music Teacher-**01** |

Application will be accepted by Email (emrsbnkandriga@gmail.com), Post and by in person till 18 Aug 2025.
Eligibility and remuneration: as per NESTS norms.
For further information, please visit school website emrsbnkandriga.org.in

**Convener Principal, Tirupati**
**(Dharmendra Kumar Singh)**

# నిబంధనలకు పాతరేస్తూ... నిర్లక్ష్యంగా వ్యవహారం..!

**సర్వత్రా విమర్శలు**

**ఏ ప్రతిపాదనలు లేవు... డీసీ కార్యాలయం**



**గూడూరు, మేజర్‌న్యూస్** నిబంధనలు పాటిస్తూ.. చట్ట ప్రకారం వ్యవహరించండి అంటూ చిలక్కు చెప్పినట్లు చెపుతన్నా అధికారులు నిర్లక్ష్యంగా తమ దారి తమదే అన్నట్లు వ్యవహరిస్తుండడపై సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కొందరు అధికారుల వ్యవహారార శైలితో అసలుకే చెడ్డ పేరు వస్తుందని భావిస్తున్నారు. పట్టణం నడిబొడ్డున ధర్మరాజులస్వామి దేవస్థానం భూమి కేటాయింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దేవస్థానం ఎదురుగా ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తే ఏకంగా నిబంధనలు తుంగలో తొక్కి స్థలం కేటాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే పట్టణంలో పోలీసుల వ్యవహారశైలి ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటే తాజాగ దేవాధాయ శాఖ అధికారి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. గూడూరు పట్టణ నడిబొడ్డున వున్న దేవాదాయ శాఖ భూమిని ఓ పక్క రాష్ట్రం వ్యాపారికి వ్యాపారం నిమిత్తం అనధికారికంగా కేటాయించడం విమర్శలకు దారితీస్తుంది. గూడూరు పట్టణం లోని రైతు బజారు ప్రక్కనే ధర్మారాజ స్వామి దేవస్థానంకు చెందిన అగ్నిగుండం స్థలం ఉంది. ఆలయ సాంప్రదాయం ప్రకారం ధర్మరాజ స్వామి తిరుణాళ్లు నిర్వహించే సమయంలో సిరిమాను ఉత్సవం, అగ్నిగుండం తదితర ఏర్పాట్లకు ఆ స్థలాన్ని వినియోగించుకుంటారు. దసరా ఉత్సవాలలో ఆంజనేయ స్వామి జెండాను త్రిప్పేందుకు కూడా ఉపయోగించడం ఆనవాయితీ. మిగిలిన సమయాల్లో ఈ స్థలం ఖాళీగా ఉండడడం తో అక్కడ చెత్త చెదారాలు వేయడం, మలమూత్రాలు విసర్జించే ప్రదేశంగా దర్శనమిస్తుంటుంది. ఈ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గతంలో దేవాదాయ శాఖ అధికారులు ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు చేసి ఉన్నాయి. నాయకులను పక్కదారి పట్టించిన అధికారులు పరిశుభ్రత పేరుతో ఓ పక్క రాష్ట్రం వ్యాపారికి అనధికార అద్దెకు స్థలం కేటాయింపు చేయించినట్లుగా తెలుస్తోంది. దేవాదాయ శాఖ అధికారులు ఉన్నఫలం గా ఎటువంటి శాఖపరమైన ప్రక్రియ, అధికారిక ఉత్తర్వులు లేకుండానే నోటి మాటతో "తంబీ" వ్యాపారానికి మౌఖిక అనుమతి ఇచ్చేశారని తెల్సింది. ఆ వ్యాపారి చిన్న చిన్న తాత్కాలిక గదులుగా నిర్మాణాలు చేసి తనకు ఇష్టం వచ్చిన వారికి తాను అడిగిన అద్దెకు ఇచ్చే ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిసింది. గూడూరులో ఎంతో మంది యువతీ, యువకులు నిరుద్యోగంతో అవస్థలు పడుతూ అద్దెలు చెల్లించుకుని వ్యాపారం చేసే ఆర్థిక స్థోమత లేని చిరు వ్యాపారులు అనేక మంది ఉన్నారు. ట్రాఫిక్ ఇబ్బందిలో తోపుడు బండ్లు పెట్టుకుని వీధి వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారులు ఉన్నారు. వీరందరికీ కల్పించని అవకాశం ఎక్కడి నుంచో వచ్చి వ్యాపారం చేసుకుని వెళ్ళే వ్యాపారికి ఎలా దక్కిందో అధికారులే చెప్పాలి. ఈ వ్యవహారం ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లనట్లు తెల్సింది. మరో రెండు నెలల్లో దసరా ఉత్సవాల సందర్భంగా దర్మరాజు స్వామి దేవస్థానం వద్ద అన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన సమయంలో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. దీనిపై డిప్యూటీ కమిషనర్ దేవదాయశాఖ కార్యాలయాధికారి సుధాకర్‌ను వివరణ కోరగా తమకు ఎటువంటి ప్రతిపాదనలు రాలేదని విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పులివెందులలో విజయం టీడీపీదే... దశాబ్దాల తర్వాత ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు

**సింగిల్ విండో ప్రమాణస్వీకార సభలో ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బయ్యప్పగారిపల్లి, పలమనేరు సింగిల్ విండో అధ్యక్షుల వెంకట మునిరెడ్డి, పెద్దబ్బలచే ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్దంగా అన్ని వ్యవస్థలు పనిచేస్తున్నాయన్నారు. పులివెందులలో ప్రజలు దశాబ్దాల తరువాత స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకున్నారని, టీడీపీ గెలుపు ఖాయమన్నారు. కూటమి ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్‌లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం,ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ అమలు చేశామన్నారు. ఈ నెల 15 నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలను భయపెట్టారని వాటిని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం బయప్పగారి పల్లె సింగల్ విండో అధ్యక్షులు వెంకటముద్ రెడ్డి, పలమనేరు సింగల్ విండో అధ్యక్షులు పెద్దబ్బ లాచే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డైరెక్టర్లు డిష్ రమేష్ కూడా హాజరైనారు. సింగల్‌విండో ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతులకు సబ్సిడీ రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, జనతా బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, జిల్లేడు అరుణ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధ్యతలను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఇకపై ప్రతి పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీలు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**కెవిబి.పురం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా తిరుపతి పుత్తూరు సబ్ డివిజన్లోని కేవీబి పురం పోలీస్ స్టేషన్ ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు కెవిబి.పురం పోలీసు స్టేషన్‌ను పూర్తి స్థాయిలో పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. గ్రేవ్ కేసులు, ఇతర కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా కేసులు ఛేదించాలన్నారు. పోలీస్ స్టేషన్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాండ్ గొడవలపై ప్రత్యేక దృష్టి పెట్టి పోలీసు నిబంధనలు ప్రకారం వ్యవహరించాలని. ఎద్దైన తేడా వస్తే సహించేది లేదన్నారు. వివిధ కేసులలో పోలీసు స్టేషన్ ఉన్న పాత వాహనాలను పరిశీలించి.. కోర్టు ఆదేశాలతో డిస్పోసల్ చేయాన్నారు. అదేవిధంగా వినాయక చవితి సంబంధించిన ఏర్పాట్లు ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వినాయక చవితి పందిళ్ళు ఏర్పాటు విషయంలో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి పోలీసు నిబంధనలు ప్రకారం అనుమతి ఇవ్వాలన్నారు. పోలీసు స్టేషన్ బయట కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా బ్యానర్లు ఎర్పాటు చేయాలన్నారు. మాదకద్రవ్యాల కట్టడికి పోలీసు యంత్రాంగం కృషి చేయాలని ఆదేశించడం జరిగింది.



# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**వందలాది ట్రాక్టర్లతో రైతులు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. బుధవారం నాయుడుపేట పట్టణంలో సూపర్ సిక్స్ -సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా రైతు సంబర సభను నిర్వహించారు. పట్టణం లోని పిచ్చిరెడ్డి తోపు వద్ద గల విజయ గణపతి ఆలయం వద్ద నుండి గాంధీ మందిరం, బజారు వీధి,దర్గా రోడ్డు, అంబేద్కర్ విగ్రహం, శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు మీదుగా ఏఎంసీ కార్యాలయం వరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వందలాది ట్రాక్టర్లతో రైతులు తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. రైతులను ఆదుకోవడంలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతుల సాగుకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టులతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు కూటమి పాలనలోనే అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతిగా గుర్తింపు పొందారని ఆమె తెలియజేశారు. ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

**రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...** రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వమని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తెలియజేశారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులకు సాగు నీరందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. నేతన్న లకు ఉచిత విద్యుత్ అందించిన ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయా ణం కల్పించనుందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ పరిపాలనా దక్షత గల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అన్న దాత సుఖీభవ పథకం అమలు చేసి సీఎం చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అనిపించుకున్నారని ఆయన పేర్కొన్నారు.

**రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం:ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్...** రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం అని సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారాధ్యంలో రాష్ట్రం పరుగులు పెడుతుందని జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుండడంతో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు అందుకుంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ.20వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న నేపథ్యంలో మొదటివిడత రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 49లక్షల మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధిపొందినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, నెలవలరాజేష్, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, సన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సంచి కృష్ణయ్య, ఓజిలి మండల కన్వీనర్ విజయ్‌కుమార్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, రవీంద్రారెడ్డి, నానబాల సుబ్బారావు, అవధానం సుధీర్, చిట్టేటి చెంచయ్య, పరస రాజా, చక్రపాణి, పలుకూరు ముత్యాలయ్య, బల్లి ముత్యాలయ్య, మొండెం బాబు, చెందేటి సుజాత, తుపాకుల కన్నెమ్మ, సంపూర్ణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకురాలు బందిలి లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తిరుపతిలో ప్రైవేట్ హాస్పటల్స్ దందా

(మొదటిపేజీ తరువాయి)

రోగుల నుంచి పిండుకోవటం, దండుకోవటంలో దిట్టగా తిరుపతి లో ఉన్న హాస్పిటల్స్ మారాయి. నేటి దినపత్రిక "సూర్య" వరుస కథనాలతో తిరుపతి లోని హాస్పిటల్స్ వారు చేస్తున్న అరాచకాలను బయటికి తీస్తున్నప్పటికి వైద్యఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. శ్రీవారి పాదాల చెంత ఉన్న తిరుపతి పట్టణ ప్రాంతంలో ఈ విధంగా హాస్పిటల్స్ వారు ప్రజలను టెస్టుల పేరిట, మందుల పేరిట బెంబేలెత్తి దోచుకోవటం దారుణమని ప్రజలు వాపోతున్నారు.

**తిరుపతిలో మందుల మాయ...** రోగం ఒకటైతే మందులు రకరకాలుగా రాసి ప్రజలను బురుడీ కొట్టిస్తూ అధిక శాతం మందులు వినియోగించేలా హాస్పటల్ వైద్యులు రాస్తున్నారని రోగులు వాపోతున్నారు. జ్వరం వస్తేనే టెస్టులతో ప్రజలను హాస్పటల్లోని ల్యాబ్ వద్ద గంటల తరబడి కూర్చోబెట్టి రిపోర్టులు వచ్చాక చిన్న రోగమే అంటూ ఉచిత సలహాలు ఇచ్చి పంపిస్తున్నారు. రోగం చిన్నదైనా మందుల లిస్టు పెద్దదిగా ఉండటంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారికి దీర్ఘకాలిక వ్యాధులు ఉండటంతో ఇదే అదునుగా చూసుకుని మందుల లిస్టు చాంతాడు అంత చేసి ఇష్టారాజ్యంగా పవర్ ఫుల్ మందులు వాడేస్తున్నారు. బయటి రూ.5 రూపాయలకు దొరికే మందులు హాస్పటల్లో రూ.10లకు కొనుగోలు చేసే పరిస్థితి ఎదురవుతుందని రోగులు వాపోతున్నారు. డిస్కౌంట్ ఇస్తున్నామని చెబుతూనే కొత్త మందులు రాసేస్తున్నారు. మెడికల్ డిస్ట్రిబ్యూటర్లతో మిలాఖత్ అయ్యి తక్కువ రకం మందులను తీసు కొచ్చి రోగుల నుంచి భారీగా దోచుకోవటం జరుగుతుందని పలువురు వాపోతున్నారు.

**అందినకాడికి దండుకోవటమే లక్ష్యం...** అవకాశం కోసం ఎదురుచూస్తున్న హాస్పటల్ యాజమాన్యం అందినకాడికి దండుకోవటం ప్రారంభించింది. అన్ని రోగాలకు వైద్య సేవలు అందిస్తామని చెబుతూ యాజమాన్యం కిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులు వస్తే ఐసీయూలో ఉంచి వేలల్లో నగదు లాగేస్తున్నారు. బయట ప్రైవేట్ హాస్పటల్లో తక్కువ ధరకు అన్ని లభించే అవకాశం ఉన్నా కర్మ కాలి ఇక్కడకు వచ్చిన వారికి చుక్కలు చూపిస్తున్నారు. నిత్యం వందలాది మంది రోగులు ప్రైవేటు హాస్పటల్స్ రావటంతో నానా రకాల టెస్టులు, మందుల పేరిట ఇష్టారీతిగా రోగుల జేబులకు చిల్లులు పెడుతుంది.

**భద్రత పాటించని యాజమాన్యం...** హాస్పటల్లో ఉన్న సెల్లార్లో వాహనాల పార్కింగ్ పెట్టకుండా వాహనాలు రహదారుల పై నిలిపి ఉంచేలా చేసేసి దర్జాగా వారి పని కానిచ్చేస్తున్నారు. ప్రధాన రహదారి వెంబడి నిర్మాణం చేపట్టడంతో ఇరుకుగా ఉండే ప్రాంతంలో భద్రతను ఏ మాత్రం పాటించటం లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీ వంటివి ప్రాముఖ్యమైనప్పటికీ పూర్తిస్థాయిలో వాటిపై యాజమాన్యం దృష్టిసారించలేదు. భద్రతలోపం, టెస్టుల పేరిట దోపిడీ, మందుల మాపియా విషయాలపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించి ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**స్కానింగ్‌లు, పరీక్షలపేరుతో దగా మోసం...** స్కానింగ్‌లు, పరీక్షల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి డాక్టర్లు ఇవ్వవలసిన కమిషన్ మొత్తం కలిపి రోగుల దగ్గర వసూలు చేసి ఎవరు వాటా వాళ్లకి పంచుకునే విధంగా పక్క ప్రణాళికతో డబ్బులు వసూలు చేసుకుంటున్నారు.

**సూచికల పట్టికలో రేట్లు తెలపని పరీక్ష కేంద్రాలు**

రోగులు పరీక్ష చేసుకుంటే ఏ పరీక్షకి ఎంత రేటు ఉంటుందో అనే సమాచారం ఏ మాత్రం ఏ హాస్పిటల్లో గాని తెలపడం లేదు ఇష్టాను రాజ్యంగా వారు చెప్పిందే రేటు.. కట్టవలసిందే బిల్లు అనే విధంగా అన్ని పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు విరివిగా రోగుల ప్రాణాలతో డబ్బులు దోసెస్తున్నారు.

## శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు విద్యావసతులు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో శ్రీసిటీలోని చార్ట్-వీఆర్వీ పరిశ్రమ వితరణతో వరదయ్యపాళెం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పలు విద్యావసతులు సమకూరాయి. వీఆర్వీ పరిశ్రమ




తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సుమారు 31 లక్షల రూపాయలు వెచ్చించి ఒక నూతన తరగతి గది భవన నిర్మాణంతో పాటు అసంపూర్తిగా వున్న మరుగుదొడ్లు, వంట గది నిర్మాణాలను పూర్తిచేశారు. స్కూల్ ఆవరణ చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేశారు. మొక్కలు నాటి, స్కూల్ మొత్తానికి రంగులు వేశారు. బుధవారం మధ్యాహ్నం శ్రీసిటీ డైరెక్టర్ (సీ ఎస్ ఆర్) నిరీషా సన్నారెడ్డి సమక్షంలో చార్ట్ ఇండస్ట్రీస్ (ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ పర్వేశ్ మిట్టల్, డైరెక్టర్ (హెచ్ ఆర్) యామిని సిన్హా, నూతన వసతులను లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీఆర్వీ హెచ్‌ఆర్ మేనేజర్ కందస్వామి, వరదయ్యపాళెం ఎంఈఓ-2 గున్నయ్య, వీఆర్వీ మరియు శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. పలు వసతులతో తమ ఇబ్బందులు తొలగించడంతో పాటు పాఠశాలకు నూతన శోభను తెచ్చిన శ్రీసిటీ మరియు చార్ట్-వీఆర్వీ యాజమాన్యానికి ఎంఈఓ, నాగానందాపురం పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధికి చొరవ చూపుతున్న శ్రీసిటీ ఫౌండేషన్ పనితీరును ప్రసంశించారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్న

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆగస్టు 15న తిరుపతి జిల్లా తారకరామా స్టేడియం నందు జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించేందుకు దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి గౌరవ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రానున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. 14వ తేదీన తాడేపల్లి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి తదుపరి ఆగస్టు 15 తేదీన ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి తర్వాత ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు పద్మావతి అతిథి గృహము నుండి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయం నుండి ఫ్లైట్లో గన్నవరం చేరుకొని అక్కడి నుండి రోడ్డు మార్గాన తాడేపల్లి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

13వ వార్డులో

## సుపరిపాలనలో తొలిఅడుగు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మహిళల కోసం అన్ని విధాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులోని పెద్ద మసీద్ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రాలపై ఎంఎల్ఏ ప్రజలకు వివరించారు. ఈనెల 15 నుంచి ఆర్టీసి బస్‌లలో ఉచిత ప్రయాణానికి అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. అబివృద్ధి సంక్షేమంపై డోర్ టూ డోర్ ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి ప్రజలకు వివరిస్తూ సూపరిపాలన కరపత్రం అందించారు. పట్టణంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకంను కూటమి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్ణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, జహంగీర్, దాసరి వెంకటేశ్వర్లు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొ.పి. వెంకట్రావు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ఎడ్యుకేషన్ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ పి.వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం విసి ప్రో.జిఎస్ఆర్ కృష్ణమూర్తి వెంకట్రావుకు నియామక పత్రాలను అందజేశారు. విసి వెంకట్రావును అభినందించి విశ్వవిద్యాలయంలో సంస్కృత విద్యను మరింత ఉన్నతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అలాగే ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు విభిన్న విభాగాల అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



## విటయ్యపాలెం వద్ద భారీగా గ్రావెల్ అక్రమ రవాణా

**సత్యవేడు నియోజకవర్గంలో మళ్లీ మొదలైన గ్రావెల్ దోపిడీ**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో గ్రావెల్ అక్రమ రవాణా మళ్లీ మొదలైంది. ఇటీవల కొద్ది రోజులుగా అక్రమ రవాణాను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. అయితే వరదయ్యపాలెం మండలం విటయ్యపాలెం చెరువు నుండి బుధవారం పెద్ద ఎత్తున తమిళనాడుకు గ్రావెల్ మట్టి టిప్పర్ లారీలతో తరలిస్తున్నారు. ఇటీవల అధికార యంత్రాంగం పూర్తిగా గ్రావెల్ అక్రమ రవాణా తమిళనాడుకు జరిగేందుకు వీల్లేదని తెగేసి చెప్పింది. అయితే ప్రస్తుతం అవేమి పట్టని తెలుగు తమ్ముళ్లు మళ్లీ తెర వెనక మంతనాలు జరిపి చకచకా బారీ ఎత్తున టిప్పర్ లారీలతో తమిళనాడు కు





ఎంచక్కా తరలించడం గమనార్హం. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు ఇక అన్ని మండలాల్లో గ్రావెల్ అక్రమ రవాణా చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవలం నుండి చెన్నైకి వెళుతున్న టిప్పర్లతో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ను బుధవారం సాయంత్రం తడ చెక్ పోస్టు దగ్గర అధికారులు అడ్డుకున్నారు. సాధారణ తనిఖీలు భాగంగా సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, ఆర్డీవో అనిల్,తడి ఎస్ఐ కొండప్ప నాయుడు, సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీలు 5 టిప్పర్లు పట్టుబడగా, వాటిని సీజ్ చేసి, లారీ డ్రైవర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జిఎం.రాజు




**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం గురువారం నామినేటెడ్ పదవులకు చైర్మన్లను నియమించారు. ఈ సందర్భంగా గుడిపల్లి మండలానికి పెద్దపీట వేస్తూ కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుడిపల్లి మండల మాజీ ఎంపీపీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జి.ఎం. రాజును నియమించారు. ఈ సందర్భంగా జిఎం రాజు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైనందుకు ఎంతో ఆనందంగా ఉందని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికీ అందుబాటులో ఉంటూ కుప్పం మార్కెట్ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తానన్నారు. రైతులను ఎప్పుడు గుండెల్లో పెట్టుకుని చూసుకునే తమ ముఖ్యమంత్రి ఆశయాలను నిలబెడుతూ కుప్పం రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పాటున అందిస్తానన్నారు. తనతోపాటు గుడిపల్లి మండలంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు భానుమూర్తి, గోపి , కళావతి ఉదయ్ కుమార్ కు అవకాశం కల్పించినట్లు తెలిపారు. డైరెక్టర్ గా ఎన్నికైన భానుమూర్తి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ తనవంతుగా రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## హై స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్ లో ఉన్న లక్ష్మీ నరసింహ పాఠశాలలో బుధవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. పాఠశాల డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ కృష్ణుని పుట్టినరోజును కృష్ణాష్టమిగా జరుపుకుంటామని కృష్ణుడు ధర్మాన్ని రక్షించడానికి, దుష్టశక్తులను అంతరించడానికి జన్మించాడని తెలియజేశారు. పాఠశాలలో జన్మాష్టమిలో భాగంగా కోలాటం, ఉట్టేకొట్టడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు పురుషోత్తం దిలీప్ కుమార్ ధనంజయ రెడ్డి, ఉపాధ్యాయులు హేమలత, సౌమ్య,హంస, వెంకటాద్రి, మమత, కాంచన, తేజోమయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత పాటించాలి : డాక్టర్ పవన్ కుమార్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి పంచాయతీ విలేజ్ హెల్త్ క్లినిక్ లో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో జలుబు, దగ్గు ,జ్వరం, గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉందని జ్వరం వస్తే దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించు కోవాలని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆహార ,నీటి కలుషితం ద్వారా టైఫాయిడ్, వాంతులు, వీరేచనాలు పచ్చకామర్లు వస్తాయని శుభ్రంగా ఉన్న ఆహారం నీరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి శారద, ఏఎన్ఎం భారతీదేవి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహం తనిఖీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో ఎల్ పురుషోత్తం బుధవారం తనిఖీ చేశారు. బాలికల వసతి గృహంలో బాలికలకు కల్పించాల్సిన సౌకర్యాలు, వంట సామాగ్రి, రికార్డులను తనిఖీ చేశారు. వసతి గృహంలోని బాలికలతో మాట్లాడి వారికి అందవలసిన సౌకర్యాలను గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హేమలత, పంచాయతీ కార్యదర్శి కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సంపదకు గమ్యస్థానం సంస్కృతమే




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జ్ఞాన సంపదకు, సంస్కృతికి గమ్యస్థానం సంస్కృతమేనని కేరళలోని చిన్మయ్ విశ్వ విద్యాపీఠం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గీర్వాణి అన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో బుధవారం జరిగిన సంస్కృత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు దైవభాషగా వెలుగొందుతున్న సంస్కృతాన్ని నేటి యువత అభ్యసించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృతంతోనే భారతీయ సంస్కృతి రక్షింపబడుతోందన్నారు. భాష ప్రాముఖ్యతను ఆధునిక సమాజానికి మరింత చేరువ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కేవీ నారాయణరావు, డీన్ రజనీకాంత్ శుక్ల, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఎస్ దక్షిణమూర్తి శర్మ, ప్రొఫెసర్ రంగనాథన్, డాక్టర్ భరత్ భూషన్ రథ్, డాక్టర్ ప్రదీప్కుమార్ బాగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు మరుదు సోదరులు

**- ఎమ్మెల్యే ప్రజల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమర యోధులు మరుదు సోదరుల విగ్రహల ఆవిష్కరణ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ అగుముడియార్ తుళువ వెల్లలార్ అసోసియేషన్ అధ్యక్షులు బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో నగరం లోని స్థానిక గంగినేని చెరువు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. కార్యక్రమంలో భాగంగా మరుదు సోదరుల విగ్రహాలకు గజ మాలలు వేసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాక మునుపే మరుదు సోదరులు బ్రిటిష్ వారితో పోరాటం చేశారని, ఆశ్రయం కల్పించిన వ్యక్తిని రక్షించడం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులు మరుదు సోదరులకు తెలిపారు. అనంతరం బుల్లెట్ సురేష్ మాట్లాడుతూ మరుదు సోదరులు ప్రజా సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేక గ్రామాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం నాయకులు ఏ సి షణ్ముగం, అరుణాచలం, సెందిల్ ఆదినారాయణ, సెల్వం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు బెంచీలు, స్కూల్ డైరీ, వాటర్ ప్లాంట్ వితరణ

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని..**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొట్టాల జిల్లా పరిషత్ పాఠశాలకు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బెంచీలు స్కూల్ డైరీ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా వితరణ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల విద్యాశాఖ అధికారి, కొటాల జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు సుమారు 3లక్షల రూపాయలు విలువు గల 30 బెంచీలు వితరణ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ వారు.




ఎమ్మెల్యే చేతుల మీదుగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొటాల జిల్లా పరిషత్ పాఠశాల స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలకు బెంచీలు, వాటర్ ప్లాంట్ వితరణ చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చి విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక అందించాలని గొప్ప సంకల్పంతో ఎన్నో మార్పులు తెచ్చారు. గత వైసిపి పాలనలో విద్య వ్యవస్థను గాలికి వదిలేసిన గత పాలకులు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చన తరువాత, ఉపాధ్యాయ బదిలీల విషయంలో పార్టీలకు అతీతంగా బదిలీలు చేయడం, ఇది ఒక నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తో పాటు ఎంఈఓ లలిత కుమారి, భాస్కర్ బాబు, గౌస్ బాషా, ఏజిపల్లి బాల, సింగ్ సుధా తదితరులు పాల్గొన్నారు.

## సెక్షన్ 15 ప్రకారం బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి నియామకం



చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్: దేవాదాయ, దర్మాదాయ శాఖ చట్టం ప్రకారం, సంవత్సర ఆదాయం పరిగణనలోకి తీసుకొని దర్మకర్తల మండలి నియామకం సెక్షన్ 15 ప్రకారం జరుగునని, బోయకొండ గంగమ్మ దేవస్థానంలో పాలక మండలి సభ్యులు 15 నియామకానికి జనరల్ సభ్యులు ఆరుగురు, అందులో ఒక్కరు ఖచ్చితంగా బ్రాహ్మణ కులానికి చెందిన వారు ఉండాలని, ఏడుగురు సభ్యులు అందులో ఇద్దరు యస్సి,యస్టీ కులానికి చెందిన వారు, మిగతా ఐదుగురు వెనుకబడిన తరగతులకు చెందిన వారై ఉండాలని,అందులో ఒకరు ఖచ్చితంగా నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన వారై ఉండాలని, మొత్తం సభ్యులలో యాబై శాతం మహిళలకు ఖచ్చితంగా ఇవ్వాలని, నోటిఫికేషన్ ఇచ్చిన ఇరవై రోజులలో ధరఖాస్తులు చేసుకోవాలని, అలా చేసుకున్న ధరఖాస్తులను, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పరిశీలిస్తారని, సంస్థకు వ్యతిరేకముగా పనిచేసే వారు, సంస్థ భూములను,ప్లాట్లను అద్దెకు, కౌలుకు తీసుకున్నవారు,ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లావాదేవీలు ఉన్నవారు, జైలుశిక్ష అనుభవించిన వారు, క్రిమినల్ కేసులు ఉన్నవారు అనర్హులు అని బోయకొండ గంగమ్మ దేవస్థానం ఉపకమీషనర్, కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం తెలియజేశారు.

## వాయులింగేశ్వరుని సేవలో వేమిరెడ్డి దంపతులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** దక్షిణ కైలాసంగా ఖ్యాతి గడించిన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని స్వర్ణదాత నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఈవో బాపిరెడ్డి, ఆలయ వేద పండితులు ఎదురేగి వారికి స్వాగతం పలికారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత వాయులింగేశ్వర స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయ మండపంలో వారికి ఈవో బాపిరెడ్డి స్వామి, అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద పండితుల ఆశీర్వచనం ఇప్పించారు.




## ఘనంగా హర్గర్ తిరంగా

### జాతీయ పతాకంతో విద్యార్థులు, అధ్యాపకుల ర్యాలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఫిజిక్స్ విభాగం, ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం బుధవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. సుమారు వెయ్యి మీటర్ల జాతీయ పతాకాన్ని చేతబూని 2 వేల మంది విద్యార్థినులు, అధ్యాపక బృందం జాతీయ సమైక్యతను పెంపొందించే నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థినులలో దేశభక్తిని పెంపొందించడానికి ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ శ్రీనివాస్ నెహ్రూ, అధ్యాపకులు ఉమారాణి, సునీత, వసుధ, జయశ్రీ, లక్ష్మీ సంధ్య, ఉమామహేశ్వరి, రాధాకృష్ణ, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## 27 వరకు ఆన్లైన్ దరఖాస్తు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నవోదయ విద్యాలయాలలో 2026 27 విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి జరిగే ఎంపిక పరీక్ష ఆగస్టు 27 వరకు గడువు పొడిగించిందని ప్రిన్సిపల్ ఎం గీతా తెలిపారు. ఈ ఎంపిక పరీక్ష ఆన్లైన్ నమోదులో కొనసాగుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://cbseitms.rcil.gov.in/nvs ను సందర్శించి ఉచితంగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.




# తెదేపాలో కార్యకర్తలకే ప్రాధాన్యత

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సీఎంటీ త్యాగరాజులు బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన మద్దతుదారులతో కలిసి ర్యాలీగా బీవీ రెడ్డి కాలనీలో ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న త్యాగరాజులు.. ఎమ్మెల్యేకి శాలువ, పూలమాలలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తనపై నమ్మకంతో అందించిన పదవికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఉన్నతకి, ప్రజలు, మొదలియార్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అగ్ర తాంబూలం ఇస్తుందని కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నళినీ, మొదలియార్ సంఘం నేతలు పాల్గొన్నారు.

# చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి దాతల సహాయం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి అమెరికాలో ఉంటున్న దాతలు ఏ. నరేంద్రనాథ్ రెడ్డి, హైమావతి దంపతులు ఒక స్ట్రెచర్, రెండు వీల్ చైర్లను విరాళంగా పంపించారు. ఈ సామాగ్రిని వారి తరపున జనార్ధన్ రెడ్డి, విశాలాక్షి దంపతుల చేతులు మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు, దాతలు



చూపిన ఔదార్యం ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి సహాయ సహకారాలు ఆసుపత్రికి ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, డాక్టర్ కీర్తి, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ జీనత్, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ సుష్మా, డాక్టర్ హేమంత్, హెడ్ సిస్టర్ కళావతి, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమిత్వ రీసెర్వేపై సమీక్ష సమావేశం : డిఎల్‌డీఓ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డిఎల్‌డిఓ వాణిరెడ్డి ఆధ్వర్యంలో సమ్మిత్వ రీ సర్వేపై సమీక్ష కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు గ్రామ నత్తం, ఇంటి కొలతలు, ప్రభుత్వ ఆస్తులు, రీ సర్వే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని కొండూరు, మొలగ నూరు, రెడ్డిపాలెం బిట్ -1, బిట్- 2, ఇసక నట్టు గ్రామాలలో సమిత్వ రీ సర్వే జరుగుతుందని తెలిపారు. మొదటి విడతగా ఈ ఐదు గ్రామ పంచాయతీలలో రీ సర్వే జరుగుతుందని త్వరితగతిన మండలంలోని అన్ని పంచాయతీలు లో సమిత్వ రీసర్వేని పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు, ట్రైనింగ్ అసిస్టెంట్స్ సుమన్ రెడ్డి, మనోజ డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గూడలి సంగమేశ్వర స్వామి ఆలయంలో దేవతల విగ్రహ ప్రతిష్ట



**కోట, మేజర్ న్యూస్:** మండలంలోని గూడలి గ్రామంలో ఘనంగా శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కామాక్షి దేవి అమ్మవారు దేవతలు మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి, శ్రీ వరాహి, శ్రీరాజేశ్వరిదేవి సహిత శ్రీ చక్ర నూతన విగ్రహములు త్రియాహనిక ప్రతిష్ట మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతించారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి శ్రీ శ్రీ శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుచున్న అన్నదాన కార్యక్రమమును నాయకులు, కార్యకర్తల తో కలిసిఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు వేమారెడ్డి షనీల్ రెడ్డి, దేవారెడ్డి నాగూర్ రెడ్డి పల్లెమల్లు విజయసారధి రెడ్డి శశిధర్ రెడ్డి, పల్లెమల్లు వరద రెడ్డి, లక్కు దేవేందర్ రెడ్డి, సర్వా రెడ్డి భక్తవత్సల రెడ్డి కటికల సత్యనారాయణ, పరంధాం రెడ్డి, ముచ్చకాల వెంకటకృష్ణయ్య, కట్టా శంకర్ మున్నెయ్య మస్తాన్ భాషా మరియు నేదురుమల్లి అభిమానులు పాల్గొన్నారు.

# 16న వేణుగోపాల స్వామి ఆలయంలో గోకులాష్టమి వేడుకలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో 16న గోకులాష్టమి వేడుకలు, 17న ఉట్లో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. 19 నుంచి పవిత్ర ఉత్సవాలు అంకురార్పణ నిర్వహించడం, 20న పవిత్ర మాల సమర్పణ తదితర వేడుకలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమం ప్రారంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:** చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమానికి టీడీపీ నాయకులు శ్రీకారం చుట్టారు. కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలోని మోడల్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కడ తరపున ఐటిసి, ఏ జి ఎస్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు స్థానిక ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, చెత్త నుండి సంపద సృష్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ కుప్పం స్వర్ణ కుప్పంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. అలాగే ప్రజలు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఉంచాలని, చెత్తను పురపాలక సంఘం చెత్త వాహనాలకు అందించాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛ కుప్పంకు సహకరించాలని కోరుతూ చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజకుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కో ఇన్చార్జి తిరుమగళ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, యూనిట్ ఇంచార్జీలు నఖి, మణి, కో ఇన్చార్జి వేలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, స్థానిక పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, ఇర్ఫాన్, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, బూత్ కో ఇన్చార్జి అంజాద్, నాయకులు అస్లాం, సమీర్, ఫరూక్, టి.కె సోమశేఖర్, చిట్టిబాబు, సాహన్ తాజ్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.




# రాయలసీమ రీజియన్ బిఆర్సి యాజమాన్యులకు శిక్షణ

**- ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన - ఇన్పుట్స్ తయారీ విధాన శిక్షణ**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజియన్ (తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు) జిల్లాల బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో



11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలో బుధవారం మూడవ రోజులో భాగంగా మండలంలోని వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బిఆర్సి యాజమాన్యులు 40 మంది సందర్శించారు. ఉదయం ఏటీఎం మోడల్ లో విత్తనాలు, పలు రకాల నారు నాటడం చేశారు. ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా ముఖ్యంగా ఇన్పుట్స్ తయారీలో భాగంగా బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయాలు, పంచగవ్య తయారు చేయు విధానాలను ప్రత్యక్షంగా చేశారు. బిఆర్సి యాజమాన్లకు పూర్తిస్థాయిలో కషాయాలు తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అడిషనల్ డి పి యం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా ప్రతి పంచాయతీలోనూ ఇంపుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో బి ఆర్ సి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని , బి ఆర్ సి యాజమాన్యులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్క రైతుకి ప్రకృతి వ్యవసాయ విధానాలు కషాయాలు గ్రూప్ ప్రమోటర్స్ గ్రామపంచాయతీ స్థాయినించే వృద్ధి చెందే విధంగా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఎం ఎంటి సత్యనారాయణ, జిల్లా రిసోర్స్ పర్సన్స్ నాగరాజు, నరేంద్ర, బి ఆర్ సి యజమానులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడి కృత్తిక ఏర్పాట్లు పూర్తి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన



వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృతిక సంబంధించి ఏర్పాటు పూర్తి చేసినట్లు కార్య నిర్వాహక కార్యదర్శి కృష్ణ నాయక్ తెలిపారు. 15న భరణి కృత్తిక, 16,17,18న కృత్తిక ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. 14న ఉదయం ఆలయంలో అంకురార్పణ, గణపతి హెూమం, ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ లతా బాలాజీ, రాధికా ధనంజయ రెడ్డి, శశిధర్ రెడ్డి కవిత, వెంకటరమణ, స్వరూప, కీర్తిశేషులు దయానందం, వెంకట్ రెడ్డి అనసూయమ్మ కృష్ణారెడ్డి,చాబి నాగ్, ధ్వజావరోహణం, 15న భరణి అభిషేకం ధూప దీప నైవేద్య ఆరాధన గ్రామోత్సవం, ఉభయ దాతలు లోకనాథం నాయుడు జయమ్మ, సుబ్రహ్మణ్య యాదవ్ శాంతి, చంద్రారెడ్డి రాధారమని, ఆనందబాబు విమల, 16న ఆడికృతిక మహెూత్సవం కావిడి చెల్లింపు, కీళ్లపూడి నారాయణరెడ్డి వారి కుటుంబ సభ్యులు ముత్తు మునిస్వామి రెడ్డి దేవా రెడ్డి మహాలక్ష్మమ్మ, కరీయప్ప రెడ్డి బాలకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు, 17న ఆడికిట్టు మహెూత్సవం, పాలపురెడ్డి బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మాదిరాజు కృష్ణంరాజు జ్ఞాన ప్రసూనాంబ, మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం, అన్నదానం. 18న ఆడికృత మహెూత్సవం స్వామి రాజు, ఇవి గోపాల్ రాజు మాజీ మంత్రి కీర్తిశేషులు వారి కుటుంబ సభ్యులు వెంకట్రాజు వారి కుటుంబ సభ్యులు చే అభిషేక పూజ నిర్వహిస్తారన్నారు.

# శ్రీకాళహస్తి ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీకాళహస్తి వైశ్య కులస్తులు నూతన కమిటీని ఎన్నుకున్నారు, కమిటీ సభ్యులను ఎన్నుకొని, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణయ్య శెట్టి 1995 సంవత్సరంలో ట్రస్ట్ ను స్థాపించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఆర్యవైశ్య విద్యార్థులు ప్రతిభను వెలిక తీయడం కోసం ప్రత్యేక విద్యా ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు యువతకు భవిష్యత్తు అవసరాలు దృష్ట్యా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా 50 లక్షలు రూపాయలు బ్యాంక్ నందు డిపాజిట్ చేసి ఉన్నామని ఈ నిధులతో నిరుద్యోగులకు, యువతకు వారి భవిష్యత్తుకు ప్రణాళికకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అధ్యక్షులు, కోటిలింగాల శశిధర్, ఉపాధ్యక్షులు అయితా మురళి కృష్ణ ,ప్రధాన కార్యదర్శి మురారి జె. స్వరూప్ ,సంయుక్త కార్యదర్శి గునుపూటి సుమంత్ కుమార్, కోశాధికారి, ముచ్చేలి కార్యవర్గ సభ్యులు అయితా బాలాజీ కృష్ణ , చిదేళ్ళ మహేష్ బాబు బచ్చు నరేష్ ,గంగిశెట్టి బాలాజి, జూలుగంటి మెగాదీప్, ముచ్చేలి మునిరాజు, శ్రీ జాలాది మోహన్ అధ్యక్షులు తబ్బుల సుబ్బరామ గుప్త, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుల, కోటి లింగాల నిరూప ,ఉపాధ్యక్షులు తబ్బుల సబిత ,అయితా అర్చన, మురారి ప్రమాణస్వీకారం నిర్వహించారు.



# ఉప ఎన్నికలు అప్రజాస్వామికం

**- టిడిపి ప్రభుత్వానికి ఇదే చివరి అధికారం**

**- వై.సిపి రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు ఆగ్రహం**



వి.కోట, మేజర్ న్యూస్: పులివెందుల, ఒంటిమిట్టలో మంగళవారం జరిగిన జెడ్పిటిసి ఉప ఎన్నికలు అప్రజాస్వామికంగా ఉంది అని వైకాపా రాష్ట్ర కార్యదర్శి సీనియర్ వైసిపి నాయకులు పిఎన్.నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. వి.కోటలో బుధవారం ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేస్తూ ఉప ఎన్నికలు జరిగిన తీరును తీవ్రస్థాయిలో ఖండించారు. ఎన్నికలు జరిగిన ఒక్క పోలింగ్ బూత్‌ల్లో కూడా వైసిపి ఏజెంట్ లేకుండా పోలీసులు వ్యవహరించారని బయట ప్రాంతాల నుంచి రౌడీలు ముందే వచ్చి బూత్ల వద్ద తిష్ఠ వేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. వైసిపి ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కొని టిడిపి మూకలు రౌడీలు దొంగ ఓట్లు వేయడం ప్రజాస్వామికమా అని ఆయన ప్రశ్నించారు. ఇంత దుర్మార్గం జరుగుతున్నా రౌడీ మూకలకు పోలీసులు సహకరించడం చరిత్రలో ఎప్పుడు చూడలేదని పి.యన్.నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు తాడిపత్రి మున్సిపాలిటీ ఎలక్షన్లో మేము పులివెందులో మంగళవారం జరిగిన విధంగా మేము అనుకోని ఉంటే తెదేపా సీనియర్ నేత జెసి భాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా అవకాశం ఇచ్చేవాళ్ళమా అప్పుడు మా ఎమ్మెల్యే అని చూడకుండా పెద్దారెడ్డిని హౌస్ అరెస్టు మున్సిపాలిటీ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా మా నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారంటే అదే జగన్మోహన్ రెడ్డిలో ఉన్న మంచితనం అన్నారు. ఎన్నికలు జరిగే చోట అరాచకం,దౌర్జన్యం, గూండాయిజంతో అధికార పార్టీ నేతలు చెలరేగిపోయారని టిడిపి అరాచక శక్తులకు పోలీసులు అండగా నిలిచారని ఇంతటి దారుణమైన ఎన్నికలు ఎప్పుడు జరగలేదని ఇది ప్రజాస్వామ్యంపై పాశవిక దాడి అని అన్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియనే అపహాస్యం చేశారని తక్షణం దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పని చేయండి

## యువతకు హెల్మెట్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా అటవీ శాఖ అధికారి భరణి తో కలిసి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రధానంగా ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు రెవెన్యూ శాఖలతో పాటు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు అవసరమైన పూర్తి సమాచారంను డిసిహెచ్‌ఎస్, డిఎంహెచ్‌ఓ కలిసి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలకు దగ్గరలో అత్యవసర వైద్య సేవలు పొందడంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న డాక్టర్ల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు, అందుబాటులో ఉన్న బ్లడ్ గ్రూప్స్ సంబంధిత వివరములు అంబులెన్స్ వివరాలు ఇలా వైద్య సేవలు అత్యవసరంగా అందించేందుకు అవసరమైనపూర్తిసమాచారాన్ని సిద్ధం చేయాలని డిసిహెచ్‌ఓను ఆదేశించారు. ఈ వివరాలు పోలీసు, రెవెన్యూ అధికారుల వద్ద ఉన్నట్లయితే అనుకోకుండా ఎటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని ఈ దిశగా పని చేయాలనిఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని ఎన్.హెచ్-140 రహదారి పరిధిలో ఉన్న అన్ని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి (19)బ్లాక్ స్పాట్స్ తొలగించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి ప్రాధికార సంస్థ వారిని ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులను మెరుగు పరచడంతో పాటు, పోలీస్‌శాఖ చేపట్టిన భద్రతా చర్యలనుసమీక్షించి, అవసరమైన చోట సౌరబ్లింకర్లు,వీధిదీపాల అమరిక, ఎమ్ఓఆర్‌టీహెచ్ ఆమోదించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని. వివరమైన అంచనాలు సిద్ధం చేసి, పనుల టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, కాంట్రాక్టర్‌కు జారీచేయడం జరిగిందని, త్వరలో కుదుర్చుకుని పనులు ప్రారంభించాలని అందుకు అధికారులు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని ఆదేశించారుజిల్లాలో 2025 జనవరి నుండి జూలై వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 451, కేసులు నమోదు కాగా అందులో 221మంది మరణించడం జరిగిందన్నారు. మిగిలిన వారు క్షతగాత్రులయ్యారు. జిల్లాలో గల జాతీయ రహదారులైన- 42, 69, 40, 140, 716, 71, 75, 716ల ద్వారా 349. 3 కిలోమీటర్లు, జాతీయ రహదారులతో పాటు 347.9 కిలో మీటర్లు రాష్ట్రరహదారులు కలవని జాతీయ రహదారులలో జరుగు తున్న ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్, సోలార్ లైటింగ్, సైన్‌బోర్డులు ఏర్పాటు చేసేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నుండి తిరుపతికి వెళ్లే వాహనదారులకు ముందస్తుగానే సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, జాతీయ రహదారుల వెంట క్రాసింగ్ రోడ్స్‌కు ముందుగానే తిరుపతికి వెళ్లే మార్గాలను సూచించడం ద్వారా వాహనదారులకు సౌకర్యవంతంగా ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా రోడ్డు దాటేందుకు ఏర్పాటుచేసిన రోడ్లను మూసివేయాలన్నారు. హెల్మెట్ వాడకం గురించి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, ఐటిఐ, పాలిటెక్నిక్ నందు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో నిరంజన్ రెడ్డి, ఎన్‌హెచ్‌ఏ ఐ జి వెంకటేశ్వర్లు, డీఈఓ వరలక్ష్మి, ఎన్‌హెచ్ ప్రతినిధి రషీద్, డిసిహెచ్‌ఓ పద్మావతి దేవి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ వెంకటప్రసాద్, ఆర్‌అండ్‌బి డిఈ సునీత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈఓ క్యాంపు కార్యాలయంలో అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# శ్రీవారికి బంగారు లక్ష్మీ పతకం విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెందిన కె.యం. శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధ వారం ఉదయం భోగశ్రీనివాసమూర్తికి అలంకరించేందుకు రూ.25లక్షలు విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందించారు. రంగనాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు.



# యువతకు మరింతగా చేరువయ్యేలా అన్నమయ్య కీర్తనలు

## టీటీడీ ఈఓ జె.శ్యామలరావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య కీర్తనలను యువతకు మరింతగా చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఈఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని కార్యనిర్వాణాధికారి ఛాంబర్‌లో టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మంతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలపై ప్రాంతీయ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించి యువతను భాగస్వామ్యం చేయాలని సూచించారు. తద్వారా అన్నమయ్య కీర్తనలను మరింతగా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లవచ్చని తెలిపారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తిస్తూ వాగ్గేయ కారుడు అన్నమయ్య 14, 973 కీర్తనలను ఆలపించారని, ఇందులో 4,850 కీర్తనలను ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ రికార్డు చేసి 4,540 కీర్తనలను మాత్రమే అప్‌లోడ్ చేశారని, మిగిలిన కీర్తనలను కూడా సకాలంలో రికార్డ్ చేసి భక్త ప్రపంచానికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య కీర్తనలను మరింతగా యువతకు అందించి, ప్రాచుర్యంలోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానల్ కు తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టిటిడి నిబంధనల మేరకు నవతరం గాయకులతో అన్నమయ్య కీర్తనలను రికార్డ్ చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. కాలానుగుణంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా డిజిటల్ వ్యవస్థ ద్వారా అన్నమయ్య కీర్తనలను నవతరానికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి కె.రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. సి.లత, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ప్రత్యేకఅధికారి ఆకెళ్ల విభీషణ శర్మ పాల్గొన్నారు.





## 19 - 21 తేదీల్లో అమరావతిలోని ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19 – 21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.



ఆగష్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృత్సంగ్రహణం నిర్వహిస్తారు. ఆగష్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు.ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు.

## డీఎస్సీ లో 85 మార్కులు సాధించిన రెడ్డి రాణి



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** డీఎస్సీ లో రొంపిచెర్ల గ్రామపంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన వి. రెడ్డి రాణి 85.29 మార్కులు సాధించి చిత్తూరు జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. వి. రెడ్డి రాణి తిరుపతి జిల్లా బోడేవాండ్ల పల్లె కు చెందిన కుమార్ రెడ్డి ని వివాహం చేసుకుంది వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె జన్మించారు. తాను బాగా చదువుకొని ఉద్యోగం చేయాలని ఉందని భర్త కుమార్ రెడ్డి కి చెప్పింది. దీంతో భర్త భార్య రెడ్డి రాణి ని బాగా చదివించారు. అలాగే డీఎస్సీ పరీక్ష కోసం కోచింగ్ కు కూడా పంపారు. హాల్ టికెట్ నెంబర్ 0160387 తో ఎస్జీటీ విభాగంలో డీఎస్సీ పరీక్ష రాసింది. ఈ పరీక్ష లో 85.29 మార్కులు సాధించారు. డీఎస్సీ లో మంచి మార్కులు సాధించిన రెడ్డిరాణి ని పలువురు అభినందించారు.

## విద్య రంగ సమస్యలు పరిష్కరించండి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం ఆఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ విజ్ఞప్తి చేశారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను బుధవారం జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వంలో భాగమైన బిజెపి ప్రత్యేక జ్వరం తీసుకుని తమ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని కేడర్ల ప్రమోషన్లు చేపట్టాలని, హై స్కూల్ ప్లస్ లను బలోపేతం చేసి రెగ్యులర్ ప్రాతిపదికన పిజిటి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు మీడియంను కొనసాగించి డీఈఓ పూల్ లో ఉన్న పండిత, పిఈటీలకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని, 12వ పిఆర్సీ కమిషన్ వేసి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని తదితర డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన బిజెపి రథసారథి మాధవ్ ప్రభుత్వంతో చర్చించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతి ఇచ్చిన వారిలో రాష్ట్ర బాధ్యులు సుభాష్ చంద్ర దాస్, జిల్లా సహాధ్యక్షులు సురేష్ దలవాయి, జిల్లా గౌరవాధ్యక్షులు ప్రసాద్ రాజు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** నూతన వధూవరులను మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం ఆశీర్వదించారు. రొంపిచెర్ల మండలం, పెద్దమల్లెల గ్రామపంచాయతీ, నడింపల్లి కి చెందిన ఓబుల భాస్కర్ రెడ్డి కుమారుడు ఓబుల సునీల్ రెడ్డి కి రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లె గ్రామపంచాయతీ ఫజులు పేటకు చెందిన ముంతా చంద్రశేఖర్ రెడ్డి మనవరాలు మాధురి కి నడింపల్లి వరుడి స్వగృహంలో వివాహం జరిగింది. వివాహ వేడుకలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ నాయకులు కరీముల్లా, మహబూబ్ బాషా, ప్రేమానందం, శ్రీనాథ్ నాయుడు, మంజూర్, బావాజీ సాహెబ్, ఖలీల్, సుధాకర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని ఐతే పల్లి– కొటాల గ్రామ సచివాలయాల వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు

ఈ సందర్భంగాఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిందని, ఐతే పల్లి–కొట్టాల గ్రామ సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు 11 కోట్ల 12 లక్షల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఐతే పల్లి–రంగంపేట రహదారిని డబ్బులు రోడ్డు పనులు ప్రారంభించడం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐతే పల్లి గ్రామ సచివాలయం పరిధిలో మహిళలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ పై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటుగా ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నరని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం చంద్రగిరి మండలం అభివృద్ధి నోచుకోలేదు. మండలంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి, జూట్ బ్యాగ్ ట్రైనింగ్, టైలరింగ్ వంటి శిక్షణ ఇచ్చి శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించడం జరిగింది అని తెలిపారు. చంద్రగిరి మండలం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకంలో 4504 రైతులకు సుమారు 2కోట్ల 94 లక్షల రూపాయలు మంజూరు చేసి వారి యొక్క ఖాతాలో జమ చేయడం జరిగింది అని తెలిపారు..ఐతేపల్లి, కొటాల సచివాలయాల పరిధిలో



సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసామన్నారు . కొన్ని అనివార్య కారణాలవలన కొంతమందికి పథకాలు అందలేదు. పథకాలు అందని వారి యొక్క సమస్యను అధికారుల వద్దుకు తీసుకువెళ్లితే సమస్య పరిష్కారం చూపుతారని అన్నారు.చంద్రగిరి మండలం పరిధిలోని అన్ని పంచాయతీలలో స్మశానవాటికలకు స్థలాన్ని గుర్తించి మంజూరు చేస్తా అని అన్నారు.చంద్రగిరి మండలంలోని యూరియా కొరతతో రైతులు పడుతున్న కష్టాలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటా అని తెలిపారు.అనంతరం ఐతేపల్లి, కొటాల సచివాలయాల పరిధిలోని సమస్యలను అర్జిల రూపంలో తీసుకొని సమస్యను విన్న ఎమ్మెల్యే.ఐతేపల్లి, కొటాల సచివాలయాలో స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్ , ఫించను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, వాటర్ ట్యాంక్, డ్రైనేజ్, పలు సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా పై అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చట్టపరమైన బాధ్యతలపై తల్లిదండ్రులకు అవగాహన అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మీకు ఆధునిక సమాజంలో పిల్లలను సన్మార్గంలో వారిని నడుపుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు వారి సంరక్షణ బాధ్యతలో భాగస్వాములు అయ్యే తల్లిదండ్రులకు చట్టపరమైన బాధ్యతలు పట్ల అవగాహన ఎంతో అవసరమని డా.ఎ.



అనురాధ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ లా విభాగంలోని లీగల్ సపోర్ట్ సెల్ ఆధ్వర్యంలో పిల్లలకు లైంగిక నేరాల నుండి సంరక్షణ చట్టంపై బుధవారం పేరూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఫోక్స్ చట్టం ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో పిల్లలు రక్షణకు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యత గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పీఎం ఉష మెంబెర్ ప్రొఫెసర్ కె.అనురాధ, ల విభాగాధిపతి డా.సీతా కుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. మాధురి పరదేశి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సునీత కాజీపాకం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఇందిరా ప్రియదర్శిని, లా విభాగం విద్యార్థినులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి కి బెయిల్ మంజూరు చేయాలని ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలం లోని అమినిగుంట గ్రామపంచాయతీ రామయ్య గట్టువద్ద వెలసిన వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం లో రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి కి తొందరగా బెయిల్ రావాలని ఆకాంక్షిస్తూ దేవస్థానం లో చౌడేపల్లి వైకాపా మండలాధ్యక్షులు నాగభూషణ రెడ్డి ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాధ్యక్షులు నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో కావాలనే కక్ష్య పూరితంగానే ఇరికించారని,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని రాజకీయం గా ఎదుర్కొలదలను జీర్ణించుకోలేక అక్రమ మద్యం కేసులో ఇరికించారని, అంతే కాకుండా రాష్ట్ర మంత తెలుగదేశం గాలి వీచినా పెద్దిరెడ్డి కుటుంబం పోటీచేసిన ప్రతిచోట గెలిచారని, అలాగే రాజకీయం గా వారిని ఎదుర్కోవడం చేతకాక అక్రమ కేసులలో ఇరికించారని, ఆయన అక్రమ లిక్కర్ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆయన అన్నారు.ప్రజలు అంతా గమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.అంతే కాకుండా





కూటమి ప్రభుత్వం లో జెండాలు మోసిన కార్యకర్తలను ప్రక్కన పెడుతున్నారని, అటువంటివారు మా పార్టీకి ఆకర్షితులౌతుంటే వాళ్లను బెదిరించి, అక్రమ కేసులు బనాయిస్తామని, ప్రలోభాలకు గురిచేసి తిరిగి వారి పార్టీలో చేర్చుకోవడం వలన వాళ్ళకే నష్టం వాటిల్లుతుందని, ఇటువంటివన్నీ ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పిటీసి దామోదర్ రాజు, వైస్ యం. పి. పి. సుధాకర్ రెడ్డి,మాజీ యం. పి. పి రుక్మిణమ్మ, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, మండల ఉపాధ్యక్షులు జంగాలపల్లి వెంకట్రమణ,దుర్గసముద్రం చెంగారెడ్డి,యువనాయకుడు మిద్దింటి కిషోర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, బోయకొండ మాజీ పాలకమండలి సభ్యులు శెట్టిపేట శంకరప్ప, పవన్, సర్పంచ్ లు ఓబుల్ రెడ్డి, షామీర్, షంషీర్, చిట్రెడ్డిపల్లి కృష్ణప్ప, దుర్గసముద్రం అమరనాథ్,బోయకొండ వెంకటరెడ్డి,యం. పి. టీ. సి శ్రీరాములు, నాయకులు ఓబులేశు, సుబ్రమణ్యం రాజు, గడ్డం వారి పల్లి గిరి, ఓదులపేట సుబ్రమణ్యం,శేషాద్రి, కాగితి వెంకట్రమణ, బుటకపల్లి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ , ట్రాఫిక్ అధికారుల మెరుపు దాడి

**60 ఆటో రిక్షాలపై కేసు నమోదు రూ.2 లక్షల జరిమానా**

**జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో బుధవారం ప్రత్యేకంగా ఆటో రిక్షాలపై పోలీసు రవాణా శాఖ వారు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలు రైల్వే స్టేషన్, బస్టాండు మంగళం రోడ్డులో నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా తిరుపతి నగరంలో భక్తులకు అంటే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తిరుపతికి విచ్చేసే భక్తులు, పర్యాటకుల గౌరవానికి భంగం కలగకుండా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. వారి ప్రవర్తన, మాటతీరు, డ్రైవింగ్ నైపుణ్యం అన్నీ తిరుపతి నగర ప్రతిష్టను ఇనుమడింపజేయాలని తెలియజేశారు. రహదారిభద్రత ప్రధానంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని మోటార్ వాహన తనిఖీ అధికారులు తెలియజేశారు. తప్పు ప్రవర్తనకు తగు మూల్యం చెల్లించవలసి ఉంటుందని చట్టపరమైన చర్యలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో మోటర్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికానాజ్, నిఘా విభాగపు తనిఖీ అధికారులు మోహన్‌కుమార్, రమణనాయక్, ఆంజనేయ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ భాస్కర్‌నాయక్, సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ చారి పర్యవేక్షించారు. డిఎస్పి రామకృష్ణ చారి మాట్లాడుతూ ఆటో రిక్షాలపై తనిఖీల్ని నిరంతరం కొనసాగిస్తామని రహదారి భద్రత నియమాలను పాటించాలని తెలియజేశారు. తనిఖీల్లో భాగంగా 60 ఆటో రిక్షాలపై కేసు నమోదు చేయడం జరిగిందని అపరాధ రుసుముగా రెండు లక్షల రూపాయలు విధించడం జరిగింది. ఆటో రిక్షాలపై అపరాధ రుసుము విధించడమే కాకుండా కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.






## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగుర వేద్దాం

**దేశభక్తిని చాటిచెబుదాం... బీజేపీ సీనియర్ నాయకులు చిట్టిబాబు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగుర వేద్దామని చిత్తూరు జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కొల్ల చిట్టిబాబు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు చిత్తూరు నగరంలో జాతీయ జెండా ఇంటింటికి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్గర్ తిరంగా అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని సూచనతో చిత్తూరునగరంలో మిట్టూరులో జాతీయజెండా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దేశసమైక్యత సమగ్రత పరిరక్షించడం జాతీయ భావన పెంపొందిం చడం ప్రధానమైన లక్ష్యంగా దేశ ప్రధాని పిలుపునిచ్చారన్నారు. ఈ నేపథ్యంలో 2047 వికసిత్భారత్ సాధన ధ్యేయంగా ప్రతి ఒక్కరు భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రెడ్డి మస్తాన్, హేమంత్ చౌదరి, వార్డ్ ఇంచార్జ్ నాగరాజా, హరినాధ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి మృతి బాధాకరం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి కులాలకు మతాలకు అతీతంగా పేద ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన మహనీయుడిని ఎవరు వారి ఇంటికి వెళ్లిన ఆయన ఆరోగ్య సూత్రాలను తెలియపరచి ఆరోగ్యంగా ఉండాలని రాజకీయాలలో ఎన్నికలు వరకే పార్టీలు, ద్వేషాలు. కక్ష సాధింపులు, ఎన్నికలైన వెంటనే అవన్నీ విడమర్చి సోదర భావంతో మెలిగి శుభ ఆ శుభ కార్యక్రమాలకు హాజరై అన్ని పార్టీ నాయకులతో ఆయన హావ భావాలను తెలియజేస్తూ ప్రజలతో మమేకమయ్యేవారు. అలాంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం బాధాకరమని ఆయన సేవల్ని కొనియాడారు. అనంతరం ఆయన భౌతిక కాయానికి తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, ఏర్పేడు మండలం మాజీ అధ్యక్షులు డాక్టర్ నైనారు పొన్నారావు, శ్రీకాళహస్తి మండల మాజీ అధ్యక్షులు కామేష్‌యాదవ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యంతో ముందుకు నడవాలని ఆకాంక్షించారు.



## చట్టాలపై అవగాహన కల్పించాలి

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ చావలి సునీల్ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఏ.బాబు ఆదేశాల ప్రకారము సమాచార చట్టం -2005 చట్టాలపై అవగాహన గురించి చిత్తూరు జిల్లాలో సహకార శాఖ సిబ్బంది జిల్లాస్థాయి మండల స్థాయి సహకార సంఘాల సిబ్బందికి ప్రజలకు రైతులకు జిల్లా సహకార శాఖ అధికారిని ఎస్.లక్ష్మీ ఆడిట్ అధికారిని నారాయణమ్మ, ఆఫీస్ సూపరిండెంట్ టి.కిషోర్ కుమార్ తో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపట్టడమైనది. తదుపరి సిబ్బంది అందరితో కలిసి కార్యాలయము నుండి బ్యానర్ చేతబట్టి భారీ ర్యాలీగా చిత్తూరు పట్టణ పుర వీధులలో తిరిగి అవగాహన కల్పించడమైనదని జిల్లా సహకార అధికారి ఎస్.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## సంఘాల లెక్కలు పారదర్శకంగా ఉండాలి

**చిత్తూరు డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

స్వయం సహాయక సంఘాల ఆర్థిక వ్యవహారాలు పారదర్శకంగా ఉండా లని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలి పారు. బుధవారం చిత్తూరులోని డిఆర్డిఏ సమావేశంలో జిల్లా స్థాయి డిఆర్డిఏ సిబ్బంది సమీక్ష సమావేశం జరిగింది. పిడి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక కార్యక్రమాలు అన్ని ఇకపై సాంకేతపరంగా కొనసాగాలని ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లోని సంఘ సభ్యులను ఈ దిశగా చైతన్య పరచాలన్నారు. ఈ సాంకేతికను అందిపుచ్చుకుంటే సంఘ సభ్యులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని, అలాగే సంఘాల సంబంధించి ఆర్థిక కార్యక్రమాలన్నీ పారదర్శకంగా కొనసాగుతాయన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా యాదమరి, తవణంపల్లి మండలాల్లో ఎంపీ చేసిన వివోలో తొలి విడతగా ఈ నారియాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈయాప్ ద్వారా సంబంధిత సంఘ సభ్యులు సంబంధించి అన్ని ఆర్థిక వ్యవహారాలని యాప్‌లో పొందు పరచడం జరుగుతుందని తద్వారా సభ్యులకు తమ సంఘంలోని ఆర్థిక కార్యక్రమాల సంబంధించి సమగ్ర వివరాలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే మొబైల్ బుకింగ్ విధానం కొనసాగుతున్న నేపథ్యంలో సంఘ సభ్య లు సాంకేత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలన్నారు. అలాగే లోకోస్ మన డబ్బులు మన లెక్కలు తదితరు అంశాలపై సమగ్రంగా వివరించారు. గ్రామ సంఘాల్లో లెక్కలన్నీ పారదర్శకంగా ఉండాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. భవిష్యత్తు లో సంఘాల్లోని అన్ని కార్యక్రమాలు టెక్నాలజీతో అనుసంధానం కానున్న నేపథ్యంలో సిబ్బంది కూడా వీటిపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు సునీత ,రవికుమార్, ఏపీఎంల మధు సుబ్బారెడ్డి, సీసీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.






గిరిజనుల అటవీ బాటను ఆక్రమించిన

# మైనింగ్ క్వారీలను రద్దు చేయాలి



**సత్యవేడు మేజర్ న్యూస్:** గిరిజనుల అటవీ బాటను ఆక్రమించిన మైనింగ్ క్వారీలను రద్దు చేయాలని బుధవారం చమర్తి కండ్రిగ గిరిజన కాలనీ సమీపంలోని క్వారీలు నిర్వహిస్తున్న రోడ్డుపై సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం నాయకులు దాసరి జనార్దన్ మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించే చమర్తి కండ్రిగ గిరిజనుల అటవీ దారి బాటను మైనింగ్ క్వారీలు ఆక్రమించి వారి జీవనోపాధికి భంగం కల్పించడం దుర్మార్గమన్నారు. అటవీ బాట ఆక్రమణకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు చోద్యం చూడటం అన్యాయమన్నారు. సాధారణంగా మైనింగ్ చట్ట ప్రకారం నివాస ప్రాంతానికి 2 కిలోమీటర్ల దూరంలో మైనింగ్ క్వారీలు నిర్వహించాల్సి ఉంది. కానీ చట్టానికి విరుద్ధంగా చమర్తి కండ్రిగ గిరిజన కాలనీకి సుమారు 300 మీటర్ల సమీపాన క్వారీలు నిర్వహిస్తూ గిరిజనుల జీవన విధానాన్ని ఆగాదానికి నెట్టి వేస్తున్నారన్నారు. క్వారీలలో నిర్వహించు పేలుళ్ల వల్ల గిరిజన వాసుల ఇల్లు బీటలు భారీ పగుళ్లు ఏర్పడుతున్నాయి అన్నారు. అలాగే పేలుళ్లలో వాడే మందు పదార్థాల వల్ల వాయు కాలుష్యం,నీటి కాలుష్యం ఏర్పడి గిరిజనులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. క్వారీ యాజమాన్యం పరిమితికి మించి ఎక్కువ లోతులలో మైనింగ్ చేపట్టడం ద్వారా నీటిమట్టం తగ్గి గిరిజనులు త్రాగునీరు లేక అలమటిస్తున్నారన్నారు.సీలింగ్ భూములను, గుడి మాన్యాలను, చెక్డాంలను, స్మశానాలను, కాలువ పోరంబోకు ను,ఎస్సీ ఎస్టీ ఇండ్ల స్థలాలను క్వారీ యాజమాన్యం అక్రమంగా ఆక్రమించు కొని కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న ప్రభుత్వ అధికారులు చట్టపరంగా చర్యలు చేపట్టకుండా మిన్నకుండటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ మాట్లాడుతూ అటవీ హక్కు-2005 చట్ట ప్రకారం చమర్తి కండ్రిగ గిరిజనులకు అటవీ దారి బాటను కల్పించాలన్నారు.అలాగే గిరిజనుల జీవన విధానానికి భంగం కలిగించే అక్రమ క్వారీలను రద్దుచేసి నీటి వసతి కల్పించి హెల్త్ క్యాంపు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. విచారణ ముగిసే వరకు క్వారీ నిర్వాహకాన్ని ఆపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చమర్తి కండ్రిగ గిరిజనులు వెంకటేశులు,కన్నయ్య చెంచురామయ్య శీను, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, సిపిఐ నాయకులు చినరాజు, నాగార్జున, సిపిఎం కార్యకర్తలు మురళి, మునస్వామి, కిష్టయ్య, ఏసన్న, ఢిల్లీ,వెంకటేశులు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డి శపించడంలో దిట్ట

**- తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగు దశాబ్దాలుగా పులివెందుల నియోజకవర్గంలో ప్రజా స్వామ్యాన్ని నిర్బంధించి, రాజ్యాంగ వ్యవస్థలను సామ, దాన, దండోపాయాలతో లొం గదీసుకొని నియంతృత్వాన్ని ప్రదర్శించిన జగన్ రెడ్డి శపించడంలో దిట్ట అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు జరు గుతున్న ఉప ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన వైసిపి అధినేత జగన్ రెడ్డి, అస హనంతో చంద్రబాబు నాయుడుని కనీస మర్యాద కూడా ఇవ్వకుండా వ్యక్తిగతంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. గత వైసిపి పాలనా కాలంలో జరిగిన ప్రతీ ఎన్నిక లలో భర్త పేరు తెలియని భార్యతో, తండ్రి పేరు తెలియని కొడుకుతో టూరిస్ట్ బస్సుల్లో తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించిన దొంగ చరిత్ర జగన్ రెడ్డి బృందానిదే అని ఆరోపించా రు. దొంగ ఓట్లు.. ప్రజాస్వామ్యం గురించి చెప్తున్న జగన్ కి, తాను గతంలో నెలకొల్పిన కొత్త సంప్రదాయం గురించి ఒకసారి గుర్తు చేసుకుంటే మంచిది అని హితవు పలికారు. పులివెందుల మరియు ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజాస్వామ్యయుతంగా ప్రజలు నిర్భయంగా ఓట్లు వేసుకునేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 16న టిటిడి గోసంరక్షణ శాలలో వార్షిక గోపూజ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** టిటిడి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి సందర్భంగా వార్షిక గోపూజను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం రోజున ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం తదుపరి వేణుగానం, వేద పఠనం తదితర కార్యక్రమాలు చేపడుతారు. అటు తర్వాత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో గోపూజ, హారతి తదితర కైంకర్యాలు చేపడుతారు. ఈ సందర్భంగా టిటిడి వేద పాఠశాల ద్వారా వేద పఠనం, హింధూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్ కళాకారుల ద్వారా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

## టీటీడీ పరిపాలనా భవనంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆగష్టు 15న నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో వేదికను అందంగా ముస్తాబు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. జాతీయ జెండా వందనం అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఐదు గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేస్తారు. టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.



# వైభవంగా పల్లకి సేవ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్**

శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధంగా ఊరందూరులో వెలసిన శ్రీ అన్నపూర్ణా దేవి సమేత నీలకంఠేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి అమ్మవార్ల పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపానికి చేర్చి దివ్యాలంకరణలు చేశారు. పల్లకిలో స్వామి అమ్మవార్లను ఎదురెదురుగా ఆసీనులు చేసి పల్లకిలో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



